# చాసో గురించి 'ఆఁవెఁత' గురించి

'చాసో' [కీ.శే. చాగంటి సోమయాజులు] రాసిన 'ఆఁవెఁత' అనే కథ ఆయన తొలి కథ కాదు. కాని కథా రచనా నైశిత్యంలో తొలి కాలంలోనే పండిపోయి గొప్ప కథల్ని మాత్రమే రాసిన చాసోగారి ఈ కథ 'అప్రకటితం'గా ఉండిపోవడం వల్ల దీని కొక ప్రత్యేకత వచ్చింది. 'చిన్నాజీ' అనే తన తొలి కథా సంకలనం వెలువడ్డ తరువాత రాశారు చాసో ఈ కథని.

చాసో ఎప్పుడు పడితే అప్పుడు ఏది పడితే దాన్ని కథగా గిలికేసే రకం రచయిత కాదు. తను చెప్పబోతున్న కథలో సర్వ సాధారణంగా అంతకిముందు ఎవరూ చెప్పని సందేశం ఉండాలి. రాస్తే ఆ కథ ఏడెనిమిది పేజీలకి మించడానికి వీల్లేదు. కథ ఇదీ అని చెప్పడానికి తాను నియమించే వాక్యాలూ, పొదిగే మాటలూ అక్కడి కవి అంతేగా కుదిరి అవి ఇంకొక రకంగా రాయొచ్చునేమో అనే అనుమానం ఆయనకి గాని, ఇంకొకరికి గాని కలగడానికి వీల్లేదు. ఆయన కథలు అయినేక నచ్చకపోవడం, ఆ కారణంగా ఆయన తన 78 ఏళ్ల జీవితంలో 50కి మించి కథలు లేవు పొమ్మని ఆపేయడం, తన పాఠకులని తను గీసిన గీటుకి దిగువకి వెళ్లనివ్వకపోవడం ఆయన సిద్ధాంత కాఠిన్యానికి రుజువులు.

వ్యక్తిగత సంభాషణా పరిక్రమంలో తప్ప, చాసోగారికి తన కథలనీ, వాటి రచనా ఫణితినీ ఎవరైనా మెచ్చుకుంటే ఇచ్చగించేది కాదు. శ్రీకాకుళం నుంచి అనంతపురందాకా ఆయన తిరగని చిన్నా పెద్దా పట్టణం అంటూ లేదు. తాను



రాసిన [పుస్తక రూపంలో వచ్చిన] ఆ నలభై కథలతోనే ఆయన ఇన్ని జిల్లాల 'ఎలైట్' పాఠకులచేత 'చాసో శిభాసో' అనిపించేశారు. ఏ ఊరు వెళ్లినా ఆయన కేమీ కోరికలూ, పనులూ ఉండేవి కాదు. అలా అని ఒక లాడ్జి రూములోనే, ఒక స్నేహితుడి ఇంటి ముందు హాల్లోనే పదిమంది అభిమానులు పోగైతే తను చుట్ట మాత్రం తాగుతూ మిగిలిన వాళ్లు ఏం తాగితే అదే తాగనీ అన్నట్టు నిర్లిప్తంగా కూర్చుని; వాళ్లకు మధ్య మధ్య తన కథలలో రాలిన చమక్కులని ఉదహరించినప్పుడూ, పలుకుబడులు అర్థం కాక సందేహాలు వెలిబుచ్చినప్పుడూ కూడా సమానమైన చిద్విలాసంతో వాటికి తన స్పందనను తెలిపేవారు. ఇతరుల రచనలను గురించి గాని, వారి వ్యక్తిత్వాలను గురించి [వ్యక్తిగత జీవితాల గురించి]గాని అక్కడ కూర్చున్న ఆ తొమ్మిది - పదిమందిలో ఎవరైనా ఏదైనా ఊసు లేవదీస్తే స్థానబలిమికి అతీతంగా తను అనుకున్నది అనుకున్నట్టు చెప్పేసేవారు. ఆ చెప్పడంలోనూ, అవతలివారు "అయ్యో! నా కిన్నాళ్లూ తెలిసింది కాదే!" అనుకునేటంత సమంజసంగా, ఘాటుగా చెప్పేవారు. ఇలా చెప్పి చెప్పి చాసోగారు ఎడ్మిరేషను సంపాదించుకున్నారు గాని ఎఫెక్షను పెద్దగా సంపాదించుకోలేకపోయారు. చాలామంది ఆయన్ని 'సినిక్' అన్నారు!

'ఆమెత' కథ చాసోగారు 1951 [50?]లో విజయనగరం 'హస్తబల్ హాలు'లో మూడు రోజులపాటు జరిగిన అఖిల భారత తెలుగు రచయితల మహాసభలలో మూడేరోజునాడు సభాముఖంగా చదివి వినిపించినది. ఆ సభలలో కవితా గానాలు, ఉపన్యాసాలు చేసినవారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, విశ్వనాథ సత్యనారాయణగారు, తుమ్మల సత్యనారాయణ చౌదరిగారు, పింగళి - కాటూరి కవులు; తల్లావఝల శివశంకర శాస్త్రిగారు, శ్రీశ్రీ, సోమసుందర్, ఆనిసెట్టి, నారాయణబాబుగార్లు, ఆవసరాల సూర్యారావుగారు మొదలైనవారు ఉన్నారని నాకు జ్ఞాపకం. చాసోగారు అప్పటికే ఇరవైకి పైగా కవితలు రచించారు. ఆ నేపథ్యంలో ఆయన్ని ఒక కవిత చదవమని నిర్వాహకులు సూచించినా, తాను ఒక కథనే చదివి వినిపిస్తానని ప్రకటించి చదివిన కథ ఇది.

మామూలుగా వేదిక మీద, మైకు ఎదుట నిలబడిన వ్యక్తి "మైకు ముఖంగా" చెప్పదలచుకున్నది పూర్తి అవగానే అది

బాగుండడం, బాగులేకపోవడంతో సంబంధం లేకుండా "అయిపోయింది; అదే సంతోషం" అని సూచించినట్లు సభాసదులు 'హర్ష'ధ్వానాలు చేస్తారు. కాని ఆ రోజు దాసోగారి కథ అయిపోగానే వెలువడిన చప్పట్లలోంచి పౌరాణిక నాటకాలలో కొన్ని పద్యాలకు వచ్చినట్లుగా "వన్స్‌మోర్!"లు రావడం విశేషం. ఆ వన్‌మోర్ ధ్వానం ఆ కథలో ఆఖరి వాక్యాలకే వర్తిస్తుందన్న సంగతి ఆ 'లిజనర్స్'కీ, ఆ రైటర్‌కీ మాత్రమే తెలిసిన విధంగా ఆయన ఆ ఆఖరి వాక్యాలను తిరిగి చదివి వినిపించారు.

దాసోగారి కథ ఏదీ కూడా ఎంటర్‌టెయినర్ కాదు. రెండోమాటు చదవాలనిపిస్తే అది కులాసా కోసం కాక, గుండెని మరోసారి పొడుచుకునే కోరికతోనే అవుతుంది. ఆ సంగతి దాసోగారి అనేక కథలతోబాటు ఈ కథ వల్ల కూడా రుజువవుతుంది.

దాసోగారు సభా విన్నపాన్ని [వన్స్‌మోర్‌ని] పాటించినంత నాటకీయంగానూ, 'అభిసారిక' మాసపత్రిక సంపాదకుడు 'రాంషా' కూడా పాటించారని చెప్పాలి. 'అమెత' కథలోని ఆఖరి వాక్యాలు దాసోగారు చదివేలోగా రాంషాగారు స్టేజి ఎక్కి, కథ అయిపోగానే దాసోగారి రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకున్నారు. ఆయనతో ఏమీ అనలేదు. మైకులో "ఈ కథని నేను అభిసారికలో ప్రచురించేస్తాను!" అని, వేరే మాట దాసోగారి నోటివెంట రాకముందే ఆ స్క్రిప్టుని ఆయన చేతుల్లోంచి తీసేసుకున్నారు. చకచకా చొక్కా పై జేబులోనుంచి రెండు పది రూపాయల నోట్లూ, ఒక ఐదు రూపాయల నోటూ తీసి సభకి ప్రదర్శించి దాసోగారి చేతిలో పెట్టేశారు. [1951లో పది గ్రాముల బంగారం 70 రూపాయలు. అంటే ఆ కథకి రాంషాగా రిచ్చిన పారితోషికం ఇప్పటి లెక్కలో 1500కి పైనే!].

అయితే, నాటి నుంచి నేటి వరకు ఆ కథ ఎక్కడ అచ్చయిందో, ఎప్పుడు అచ్చయిందో [మనలో] ఎవరికీ తెలియలేదు. దాసోగారు తన నిరంతర అవిశ్రాంత ప్రయాణాలలో కనీసం కొన్ని డజన్లసార్లు సామర్లకోటలో దిగి రాంషా గారింటికి వెళ్లి 'అమెత' కథ అచ్చు కటింగ్ కోసం, లేకపోతే వ్రాత ప్రతి కోసం వెతికి రోజులు రోజులు అక్కడ గడిపారు. 1966లో విశాలాంధ్ర ప్రచురణాలయంవారు 'దాసో కథలు' అనే పేరిట ఆయనవి 23 [?] కథలు ఒక సంకలనంగా వేసినప్పుడు నే నెందుకో నరసరావుపేట నుంచి విజయనగరం వస్తున్నానని ఉత్తరం రాస్తే, "గోపాలం! నువ్వు సామర్లకోటలో దిగి రాంషాని కలిసి ఎలాగైనా నా 'అమెత' కథ పట్టుకురావాలి సుమీ!" అని దాసోగారు నాకు ఉత్తరం రాశారు. ఆ ప్రయత్నం కూడా దండుగయింది. ఆ తరువాత 1980 ప్రాంతంలో విశాలాంధ్ర ప్రచురణాలయంవారే దాసో ఇటీవలి కథలు కూడా చేర్చి 40 కథలతో సంకలనం-వేసినప్పుడు కూడా, ఎంత లజ్జాగుజ్జాలు పడినా ఈ కథ రాంషా గారి పంజరంలోనుంచి బయట పడలేదు. రాంషాగారు పోయాక నేను అభిసారిక ప్రెస్సులో మరింత తరచుగా అడుగు పెడుతున్నాను. వెళ్లినప్పుడల్లా సంభాషణాక్రమాన్ని ఏదో విధంగా దాసోగారి 'అమెత' మీదకి మళ్లించి రాంషాగారి అబ్బాయి 'పూషా'ని ఈ కథ వెతికే ప్రయత్నంలోకి దింపాను. ఎప్పటికప్పుడు "అమ్మకి ఇల్లు కట్టిన" గుణుపూరు జంగాల కథే అయింది.

ఆఖరి సెప్పి 1994 జనవరి రెండో తారీకుని. ఆ రోజు రాజమండ్రి ఆనం కళాకేంద్రంలో దాసో సంతాప సభ ఏర్పాటు చేసినవారు ఆ సభలో కాళీపట్నం రామారావుగారిచేత, చలసాని ప్రసాద్‌గారిచేత, నాచేత దాసోగారిని గురించి మాట్లాడించారు. కె.వి.ఎస్. వర్మగారు, దాగంటి శరత్‌బాబుగారు స్థానికులుగా ప్రసంగించారు. నా దాసో జ్ఞాపకాల్లో 'అప్రకటితం' అయిన 'అమెత' కథ సహజంగానే వచ్చింది. ఆ తరువాత పేపర్లలో వచ్చిన ఆ వార్త చూసి పూషా మరింత పట్టుదలగా 1950 దశకంనాటి 'అభిసారిక'లన్నీ వెతికి, 1952 జనవరి సంచికలో అచ్చయిన 'విందు' అనే కథ జిరాక్సు తీయించి పంపారు. అనగా, దాసోగారి 'అమెత' రాంషాగారికి 'విందు' అయింది.

'అమెత' అంటే విందే. అయితే దాసో అంతటి రచయిత తన కథకి తను పెట్టుకున్న హెడ్డింగుని రాంషాగారు మారుస్తారని ఊహించక, ఈ నలభైఏళ్లుగా ఆ కథ కోసం వెతికిన వాళ్లందరూ కూడా 'అమెత' అనే కథ కోసమే వెతికి వెతికి, దొరకలేదని తేల్చుకున్నారన్నమాట ఇప్పుడు స్పష్టమైంది.

రాంషాగారు ఈ కథ హెడ్డింగుని 'విందు'గా ఎందుకు మార్చారో కథ చదివితే బోధపడనివాళ్లు అభిసారికా స్వభావాన్ని తలచుకుంటే బోధపడుతుంది. 'అభిసారిక'లో ఈ కథ ఇష్టంలేక ఇష్టంలేక దొరికినట్లుగానే ఈ కథలో ఇష్టంలేని ఇష్టం లేని అభిసారిక దొరుకుతుంది.

భ.రా.గో.

¿anni

# ఆఁవెఁత

## కీర్తిశేషులు చాగంటి సోమయాజులు

చాగంటి సోమయాజులుగారు 1950లో రాసిన ఈ కథను జనవరి 17న చాసో జయంతి సందర్భంగా ప్రచురిస్తున్నాము.

**పెళ్ళినాడు ఏం చంబరపడ్డాను! డప్పులు, ఈరనాలు, బజంత్రీలూ బాకాల్తో పాలెం యెగిరిపోయింది. పెళ్లి మా వొయిబవంగా అయింది. ఏం చంబరపడ్డా నేం చంబరపడ్డాను!**

కొబ్బరాకుల పందిరేసినారు. పెళ్లి పీట అలంకరించినారు. తోరనాలు, గెలల్తో అరిటి సెట్లూ, రంగు కాయితం బుట్టలు - పీర్ల పంజెరం నాగైపోయింది గుడిసె!

పసుపూ పారాయ బెట్టుకుని, మెడ నిండా గండాలు పూసుకుని, కొత్త కోకలు కట్టి పేరంటాళ్లు; నంకల్లో గొడుగు లెట్టుకుని, సిలుకు కండువాలు తలపాగాలు సుట్టి సాకల్లూ వొచ్చి పాలెం నిండిపోనారు.

అరవై రూపాయల అఁవెఁతి చేసినాము! గూనల్లో కల్లు నూతి నీల్లలా నింపినాము. గొర్రిపోతుల్ని ఏసినాము. మా వొయిబవంగా అయింది, పెళ్లి. ఏం చంబరపడ్డా నేం చంబరపడ్డాను!

మా యయ్య మేనల్లుడు దాలిగోడు. దిక్కు లేకపోతే గంజినీల్లు పోసి మా యయ్యే పెంచినాడు. మా మావా, నీనూ ఒక్కనాగ పెరిగాము; వొక్కసోట పెరిగినాము.

దాలిగోడు తక్కువోడా? ఎంతంత నంగిడీలైనా పడిదేస్తాడు. బుగ్గ మీసాల రాజులు, ఎర్ర రోసాల ఎలఁవఁలు నా దాలిగోడి తోటి పంజా కలపడమే?

అద్దెడు బియ్యం వన్నం, కుండెడు గోగాకు పులుసూ ఆడికి సిన్నప్పుడే సాలేది కాదు. పర్వతాల్లాటి గుడ్డల మూటల్ని కావిడేసి పది కోసులైనా ఐనురుకు వొచ్చేవోడు.

ఆడి దండల్ని గుండెల్ని సూసుకొంటూ రేవులో గుడ్డలు గుంజడం మఁరిసిపోయినాదాన్ని.

ఎంత చంబరపడ్డానో అంతా అయింది. పెళ్లితో లొచ్చింది పెమాదం. అరవై రూపాయిల *అఁవెఁతి. ఎన్నాళ్లు ఎన్ని మురి గుడ్డలు ఉతికితే అరవయి రూపాలయేను! అరవయి రూపాయిలు పాపం నా పెరుగుతూ వొడ్డీ కొడ్డీ.

ఎనాగ తీర్చడం? బుర్రలు బద్దలుకొట్టుకొని మా యయ్యా, నా దాలిగోడు ఆలోసించినారు. ఆకరుకి తెగించినారు. నా దాలిగోణ్ణి *రంగం పంపేరు. నన్ను ఒగ్గనేక ఒగ్గనేక రెండు పేరాలు నసికి నసికి ఎల్లిపోనాడు నా దాలిగోడు. గొల్లున అనాదే ఏడ్చినాను.

దవదపా డబ్బు పంపుతా నన్నాడు. అప్పు తీరగానే ఇంటికొస్తా నన్నాడు. ఎన్నెన్నో సెప్పినాడు. ఎందుకూ? అరు మాసాలయింది. పట్టున పది రూపాయిలు పంపలేదు. ఉత్తరం లేదు, పత్తరం లేదు. చమచ్చరమైపోయింది. అస్త్రీ గస్త్రీ నేదు.

గరికిపేట సాకలోడు తిరిగొచ్చి సెప్పినాడు. దాలిగోడు రంగంలో లాండరీ పెట్టినాట్ట. నిజమో, అబద్ధమో ఓ బరమా *గుంటని మరిగినాట్ట. ఊళ్లో వోల్లంతా ఇంక ఆడు మనోడు కాడు; ఇంకో మనువు సూసుకోయే, అన్నారు!

నన్ను మోసం చేస్తావా, దాలిగో - అని ఏడ్చినాను. మొగుడంటే దాలిగోడే. అలాంటి మొగుడుంటే మారు మొగాడి మొకం ఏ యాడదీ సూడదు.

మా గేమంలో నాలు క్కొంపల పనీ సేసుకొంటూ, నాలు గింజలు తెచ్చుకొని గంజినీల్లు తాక్కు నా దాలిగోడు *రంగమంట లాండరీ పెట్టి నాకు అనియాయం సేస్తాడా? నా నిక్కు డింకో మనువుకి పోనా? బుద్ధికి నచ్చనేదు. లోపల బెమ ఉండేది. ఎవ రేమన్నా సెత్త బెమ ఉండేది.

పేరం పేరం అనుకొనే దాన్ని. పేడలో నా దాలిగోడు దిగుతాడని; నాను రేవులో ఉంటే, రేవు పేర తేవలోంచి రంగు గళ్ల లుంగీ కట్టి, సిలుకు సొక్కా, తోళ్లూ తొడిగి, రంగు బిళ్లల జోడు కళ్లకి తగిలించి, పెద్ద బుట్ట కాపింగుతో నా దాలిగోడు మా కొంపం పెద్ద పందిరి మంచం కావిడి పెట్టిలా వట్టించుకుని, కుండెడు రూపాయ లట్టుకొని వొస్తాడని 'సెత్త బెమపడేదాన్ని. సెత్త ఆసె పడేదాన్ని.

రెండేళ్లానాది. ఆసలు గడియాన లానాయి.

ఇంక ఊళ్లో గొడవ. ఎదవ గేమాల్లో రంకుతనం తప్పునేదు! *గర్లంట గడ్డికి పోతే ఇదే గోల. పొలాల్లో పనికి పోతే ఇదే సంత. పుట్ట సొరైతే సిక్కు. ఒంటరిగా ఆడదుంటే పెమాదం. ఆడికీ మొగకీ పొద్దత్తమానం రంకు గొడవే; పెద్దలకీ పిన్నలకీ ఇదే పోగాలం.

అందాళ్లదీ తప్పే. పొగాకు ముక్కకీ సిద్ధమే, సంతనాడు పకోడీ పొట్లాముకీ సిద్ధమే. ముండ గేమంలో మనసు కట్టుకొన్న మాలచ్చిమి ఒక్కత్తే నేదు!

"ఒలే సాకలీ ఏటంటావు?" అని పెతీ ఎదవా అడగడమే. *సున్నపు కాయలో నాలుగు డబ్బులున్న పెతీ సెత్త ఎదవా 'సాకలీ' అంటే, "ఓయ్!" అంటా దనుకొంటారు!

"ఏమంటావు, సాకలీ! ఏమంటావు?"

పెపంచా స్నానాలి ... రోజంతా నడుమొంచి, తొడ నేతు బురదలో దిగడి, *ఊడిస్తే కే డబ్బులు కూలికి లొచ్చా వొస్తున్నాది. అతడి రంకుకి పోతే? నాలుగు పుట్ల నేలున్న నాయుడి తోటో, డబ్బున్న బావనాళ్లో పట్టి సంతనాడు సెయ్యి జాపితే * ఉప్పొ వర్రా మొర్ర తీరుతుంది. పంటినాడు పది కుంచాలు తేరగా దొరుకుతాయి; సిల్లరా మల్లరా సింవాలచ్చిమి అడపా దడపా వొస్తూనే ఉంటుంది. అతడి వొప్పుకోక ఏం చేస్తాది? నూసీ సూల్లాట్లు. కడుపు కాలుతున్న మొగు డూరుకోక సస్తాడా? ఎదవ నోకం!

మా యమ్మ నడిగినాడు పెద్ద బుగతగోరి కొడుకు కాత్తిరి. కాత్తిరి కేం? ఎన్ని ఏపాలైనా ఏస్తాడు. ఎయ్యి రూపాయిలు సిస్తు లొస్తాయి, ఐదు గరిసెల సేరీ ఉంది, పెద్ద మామిడి తోటుంది. బాబు ఎవారాల్లో *నాదారుల్ని దిబ్బసేసి రెండు సేతులా దోస్తున్నాడు. పట్నాలంట పదేళ్లుండి పెద్ద సదువులు సదువుకొచ్చినాడు. పల్లెటూళ్లో పనా పాటా? కాత్తిరికి పడుచు పిల్ల కనబడ్డం తప్పు; రూపాయీ అర్థా మొల్లో దోపి పొద్దస్తమానం తోటలంట, *పెంటెలంట పుస్తక మోటి సంక నెట్టి పైరులు తిరుగుతాడు, పైరులు!

"నీ కూతుర్ని నాకు కుదుర్చు" అని మా యమ్మ నడిగినాడు కాత్తిరి. ఏం దురన్నాయం!●●

మాయమ్మ అందట

"ఏంటి మీ కష్టాలు?"

అనడిగినాట్ట కాఅత్తిరి. మా యమ్మ సెప్పుకుంది; నా పెళ్లి అఁయుఁతి కయిన కరుసు, పీకల మీ దదప్పు, వొడ్డీకి వొడ్డీ, దాలిగోడు రంగ మెళ్లడం; కష్టం సుకం సెప్పుకుంది.

"ఒస్సింతేటి! మీ యప్పు నూటా పాతిక రూపాయిలూ నే తీరుస్తాను. నీ కూతుర్ని నా క్కుదుర్చు!" అని పట్టు పట్టినాడు.

మా యమ్మ మొకం పెద్దదైపోయింది. అప్పు తీరుతుందంటే మా యమ్మ ఎందుకేనా జగ్గుకుంటాది. "ముందర డబ్బియ్యి దాని మెడ లో సుతాను!" అన్నాది. నూటపాతికా పుచ్చుకొంది. అది నాకు సూపుతూ సెప్పింది. వొద్దు గాక వొద్దన్నాను. మూడు రోజులు పట్టు పట్టినాను. సాగింది కాదు!

నా మూలంగా, నా మొగుడి మూలంగా సెడిపోయినారు. కష్టపడుతున్నారు. నా దాలిగోడు అద్దేన్నం సేసినాడు. పీకల మీదప్పు కొంపమీద కొచ్చిరేది. అందు కొడబడ్డాను!



:wm èmowww



శనివారం మధ్యేన్నం. మా సాకిరేవుకి దగ్గిరగా *ఊటుగెడ్డవేర కాత్తెరికి మామిడి తోటున్నాది. నాకు బాగా యాదస్తుండిపోయింది. సిక్కగా బలిసిన మొగిలిపెండి. జనుము బలిసిన పూలి; అమ్మోరు జుట్టునాగ పొగ నెగుస్తూ నున్నవు బల్లే. ఆ మారు మూల మామిడి సెట్టు కింద ఇసక నేల. అక్కడి కెల్లాను కాత్తెరి కోసం.

కాత్తెరి పిన్నవోడే. పెల్లయినా కానేదు. కానీ, యెందుకూ! సీ! ముతక మాట అనకూడదు గాని కాత్తెరి వురున జనుము మెత్తనేదు. ఉత్త బొమికెల గూడు. పైకి నిండా నలవ బట్ట లేసుకున్నా గాజుకాయ నాగ కనబడతాడు.

కాని సెత్త ఏడ్చినాను. ఎయ్యి రూపాయి లిచ్చినా సెత్త బతుకు సెత్త బతుకే. ఛీ! దాలిగోడికి అవకారం చేసినాను. ఆడు తిరిగొస్తే!

నమాదానం సేనుకొన్నాను. సిల్లర ఎదవల్తో పోనేదు. అమ్మకీ, అయ్యకీ బాదలు తీరినాయి. బుక్కెడు గంజినీల్లు కలిగినాయి.

కాత్తెరి మా బాగా మరిగినాడు. నూటపాతిక రూపాయిలు ఇచ్చుకొన్నాడు. వాళ్లిసే ఇచ్చుకొన్నాడా? మామిడితోటలో పాకేయించినాడు; సిన్నపాల. మా యిమ్ముగా ఏయించినాడు. కురిసీలు, బల్ల, మంచం ఎట్టినాడు. కాపీకి మరపొయ్యి ఎట్టేడు. బీరువా నిండా పుస్తకాలు నింపేడు. అక్కడ నన్ను కూకో ఎట్టుకొనేవోడు.

నా నక్కదనం రోజా వొరిణించేవోడు. సెంవకి సేరడేసి బేడిసెల్లా కళ్లు, మొగిలి ముళ్లలా పళ్లు, వేటంగా వేళ్లు, అవయువాలన్నీ ఇసిత్తరంగా - సిగ్గు సిగ్గు వొరిడించేవోడు.

అందం కాకేటి నాకు? నా యీడు వోళ్లంతా ముగ్గురేసి నంతానం కలిగి ముసిలోళ్లయిపోనారు. బొక్కలు నేర్సు, గట్టిగున్నాను. గుత్తలు గుంజి, కడుపెక్కా తిని కొవ్వెక్కి ఉన్నాను. అందం కాకేట్టి నాకు? ముక్కు సొట్ట, మూతి వొంకరా? కత్తిరి నా వొళ్లు సూస్తూ సీతాకోక రెక్కల్లా కళ్లు ఎగిరించేవోడు.

ఆయేళ శుక్కురవారం. రేవులో ఉన్నాను. మా యమ్మ కత్తిరిగో రొమ్మంటారు, తోల్లో కెల్లు - అని పొడిచి పొడిచి సెప్పింది. అమ్మ ఎల్లమందు? అడిగినప్పుడల్లా రూపాయి, అర్దా అడిగినంతా ఇచ్చుకొస్తున్నాడు.

కనుసూపు మేరలో ఎవరో జట్టు మనుమలొస్తున్నారు. తేరబారి సూసినాను. కంటి కానింది. నిరగాంతపోయి నిలుసున్నాను.

"వొస్తున్నాడు, వొస్తున్నాడు! నా మొగుడు! నా దాలిగేడు, నా దాలిగేడు!" అనుకుంటూ సూసినాను. దుక్కం వాగింది గాదు; ఫున్నానికి నముద్రంలా పొంగిపోయింది. గుండె కుండలో కోడి లాగుడికి పోయింది. నరాలు తేడుకుపోయి, పేగులు పినుక్కుపోయి కుప్పలా కూలబడి నెత్తికి సేతులెట్టుకు ఏడిసినాను.

ఎదవ అప్పు తీరకపోతే ఏం? గంజి నేక వస్తులుంటే ఏం? మూన్నాళ్ల బతుకు తెల్లారకపోనా? నా దాలిగేడి కవకారం చేసినాను. సెడిపోనాను. కన్నీళ్లు ఏకదారగా కారినాయి. వొళ్లంతా కరిగి, కన్నీళ్లై, కాలువ గట్టి మాయుదారి సాకిరేవు కాద, ఊటగెడ్డలో కలిసిపోకూడదూ? బండలా మరింత బిరువెక్కి బతికినాను బతుకు!

దాలిగేడు దగ్గిరకొచ్చి ఎన్నుమీద సేతులేసి; "ఓ లేడవక్కే, నా నొచ్చినాను!" అంటూ లేవదీసినాడు. పాడు మొగం ఎత్తి సూవనేక సూవనేక తలెత్తినాను. మబ్బులు కమ్మిన కళ్లకి మనక మనగ్గా కనబడ్డాడు. కళ్లు నులుముకు సూసినాను. నా దేముడు నా దగ్గిర కొచ్చినాడు; జనమ కేటి గావాల?

మ్యాయిండి తోటా, మాయుదారి సాలా, జనుము బలిసిన పూలీ కళ్లలో యెదురుగా కనబడ్డాయి. నోటిలో తెల్లగా సిగరెట్టు ఎట్టుకొని ఇనక వడ్రని వదార్లు వేస్తున్నాడు కత్తిరి. పొద్దున్నే సికారు కొచ్చాడు, సికారుకి!

ఇంకా తోటనే కొత్త ననుకుంటున్నాడు గావాల!

ఈడి బుర్ర పడిపోను!

## 'ఆఁమెఁత'

### మాండలికాల అర్థ వివరణ

*ఆమెత : విందు. *రంగం : రంగూన్ [బర్మా]లో కూలి పని దొరకడమే కాక బాగా గిట్టుబాటుగా ఉండేది అప్పట్లో. *రంగమంట : రంగూన్‌లో. *గుంటని మరిగినాళ్లు : స్త్రీతో అక్రమ సంబంధం ఏర్పరచుకొన్నాడట. *గర్రంట : [గరువు బంట] మెరక భూముల్లో *నున్నపుకాయ : ఇల్లు వదిలి ఎక్కడికైనా వెళ్లేటప్పుడు చిల్లర ఖర్చుల కోసం నాణాలు దాచి తీసుకెళ్లే భరిణె. *ఊడిస్తే : ఊడ్పు - నాట్లు [వరి వగైరా]. *ఉప్పూ వల్రా మొర్ర : ఆకలి సమస్య. *నా దాయుల్ని : నన్నుకాదు జనాన్ని [దిబ్బచేసి: జబగదొక్కి] *పెంటె : ఇవతల ఏం జరుగుతోందో అవతలికి కనపడనంత దట్టంగా ఉండే చెట్ల వరుస [ముఖ్యంగా ఈటీ, ఈత]. *ఊటగెడ్డ వేర : సెలయేటి ఒడ్డున.